రామాలయంలో మహాపట్టాభిషేకం



ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

ఉప్పల్: రామాలయంలో శ్రీ సీతారాముల మహా సామ్రాజ్య పట్టాభిషేకం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. శ్రీనివాస్, ఆకుల మహేందర్, జెట్ట కిషోర్ తదితరులున్నారు.

వచ్చేనెల 25 నుంచి వేసవి శిక్షణ శిబిరం

ఉప్పల్: ఏప్రిల్ 25 నుంచి ఉప్పల్ జీహెచ్ఎంసీ గ్రౌండ్‌లో సమ్మర్ కోచింగ్ ప్రారంభమవుతుందని ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు తెలిపారు. యువతలో క్రీడాసక్తిని పెంపొందించడానికి ప్రతీ సమ్మర్‌లో క్రీడల్లో జీహెచ్ఎంసీ శిక్షణను ఇస్తుందని అదే విధంగా ఈసారి కూడా సమ్మర్ కోచింగ్‌ను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఏప్రిల్ 25 నుంచి మే 31వ తేదీ వరకు కోచింగ్‌లు కొనసాగుతాయన్నారు. జీహెచ్ఎంసీ ఉప్పల్ గ్రౌండ్‌లో వివిధ పాఠశాలల కోచ్‌లతో ఈనెల 22న సాయంత్రం 4. 30 గంటలకు ప్రత్యేక సమావేశం ఉంటుందని, అందరూ హాజరు కావాలని సూచించారు.

పీర్జాదిగూడ మేయర్‌ను కలిసిన రాగిడి లక్ష్మారెడ్డి



బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని సన్మానిస్తున్న మేయర్

మేడిపల్లి: మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పీర్జాదిగూడ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించాలని బీఆర్ఎస్ కార్యకర్తలు ఒక్కొక్కరూ ఒక సైనికుడివలె పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్పొరేటర్లు ఏంపల్లి అనంతరెడ్డి, నాయకులు రఘుపతిరెడ్డి, బండారి రవీందర్, జావీద్‌ఖాన్, మల్లం వెంకటేష్‌గౌడ్ తదితరులున్నారు.

అభినందన

మల్లాపూర్: ఫీజికల్ ఎడ్యుకేషన్ ఫెడరేషన్ ఆఫ్ మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్, స్పోర్ట్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో తెలంగాణ అధ్యాయానికి అధ్యక్షుడిగా ప్రొఫెసర్ వడెపల్లి సత్యనారాయణను నియమించినందుకు నాచారం మున్నూరుకాపు సంఘం ప్రతినిధులు అభినందించి సత్కరించారు. సంఘం అధ్యక్షుడు తిప్పిరి రాజబాబు, ప్రధాన సలహాదారులు రవీందర్ పటేల్, కోశాధికారి చింతకుంట సాయిరాం తదితరులున్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

మౌలాలి: మౌలాలి డివిజన్ శ్రామికనగర్ కాలనీలో మౌలిక వసతులను కల్పిస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శ్రామికనగర్ కాలనీ నూతన కార్యవర్గం సభ్యులు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కాలనీవాసులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కాలనీ అధ్యక్షుడు మహ్మద్‌గౌస్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ హమీద్, కోశాధికారి శ్రీనివాస్ తదితరులున్నారు.

శుభాకాంక్షలు



మల్లాపూర్: ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన ప్రీతమ్‌ను మల్లాపూర్‌కు చెందిన కాంగ్రెస్ నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం మేడ్చల్ జిల్లా ఎస్సీ విభాగం సలహాదారులు పీజీ.సుదర్శన్, మేడ్చల్ జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు పత్తికుమార్ తదితరులున్నారు.

'జానెడు పొట్టకోసం' నాటక ప్రదర్శన



నాటికలో పాల్గొన్న కళాకారులు

మల్లాపూర్: తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర, టీవీ, నాటకరంగ అభివృద్ధి సంస్థ సౌజన్యంతో తెలుగు, వెలుగు సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో మల్లాపూర్ నెహ్రూనగర్‌లో జానెడు పొట్ట కోసం సందేశాత్మక నాటికను ప్రదర్శించగా.. ఈ నాటిక ప్రేక్షకులను ఆకట్టుకుంది. మనుప్రియ, ఐరేని రమేష్‌గౌడ్, సత్యనారాయణ, పరమేశ్వరాచారి, మాడుగుల కృష్ణమోహన్ తదితరులు నాటికలో పాల్గొన్నారు. లంక లక్ష్మీనారాయణ, శ్రీనివాసాచార్యులు, అమర్ తదితరులున్నారు.

బయోలాజికల్ ఇండస్ట్రీని సందర్శించిన బృందం



సాక్షి, మేడ్చల్ జిల్లా: మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని బయాలజికల్ ఇండస్ట్రీస్‌ని బుధవారం నేషనల్ డిఫెన్స్ కాలేజీ ఆఫ్ మినిస్ట్రీ, డిఫెన్స్ కోర్స్ ఆన్ నేషనల్ సెక్యూరిటీ అండ్ స్ట్రాటజిక్ స్టడీస్‌కు చెందిన 16 మందితో కూడిన బృందం సభ్యులు సందర్శించారు. అనంతరం మేడ్చల్– మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలెక్టర్ గౌతమ్‌ను బృందం సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా వారికి స్వాగతం పలకడంతో పాటు కలెక్టరేట్ పరిపాలన విభాగం, భౌగోళిక పరిస్థితులు, పని విధానం తదితర అంశాలను ఆయన పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని వివిధ శాఖలు, వాటి వివరాలను కూడా సభ్యులకు కలెక్టర్ తెలిపారు.

బీ కేర్‌ఫుల్..

సోషల్ మీడియాలో రాజకీయ అంశాలు.. వార్తల పరిశీలన

- నిబంధనలకు విరుద్ధమైన పోస్టులపై కఠిన చర్యలు
- అడ్మిన్‌కు నోటీసులు.. ఆ తర్వాత క్రిమినల్ కేసులు
- ఆరుగురితో మీడియా మానిటరింగ్ కమిటీ నియామకం

పార్లమెంట్ ఎన్నికల వేళ.. ఎన్నికల సంఘం సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా పెట్టింది. రాజకీయ అంశాలతో పాటు వార్తల పరిశీలనపై దృష్టి సారిస్తోంది. ఎన్నికల సంఘం నిబంధనలకు విరుద్ధంగా సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై కఠిన చర్యలకు వెనుకాడబోమని హెచ్చరిస్తున్నారు. సంబంధిత అంశాల మేరకు అడ్మిన్‌కు నోటీసులు అందజేయడంతో పాటు క్రిమినల్ కేసుల నమోదుకు కూడా సిద్ధం అవుతున్నట్లు పేర్కొంటున్నారు. – సాక్షి, మేడ్చల్ జిల్లా



◆ శాస్త్ర, సాంకేతిక రంగాలు విస్తరించడంతో నగర, పట్టణ, బస్తీ, మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్ ఫోన్లు దర్శనమిస్తున్నాయి. యువతీయువకులు అత్యధికంగా వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్ ఖాతాలు ఉపయోగిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల సమయంలో ప్రచారం చేసుకోవడానికి తమ పార్టీ కార్యకర్తలతో కొత్త వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేయించి.. ప్రచార కార్యక్రమాలు నమోదు చేస్తున్నారు. ఇందుకోసం కొన్ని రాజకీయ పార్టీలు సోషల్ మీడియా టీమ్‌లు(వారియర్స్) కూడా నియమించి.. ప్రచారానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే అధికార, ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు సోషల్ మీడియాలో వివిధ రకాల పోస్టులతో రాజకీయ ఆరోపణలు, విమర్శలు చేసుకుంటున్నారు. కొన్ని సందర్భాల్లో విమర్శలు హద్దులు దాటి గొడవలకు దారి తీస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల నియావళి అమల్లోకి వచ్చింది. రాజకీయ పార్టీలు నాయకులు, కార్యకర్తలు సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్న ప్రచార కార్యక్రమాలు, రాజకీయ విమర్శలు పరిశీలన చేయడానికి జిల్లాస్థాయిలో ప్రత్యేక మీడియా మానిటరింగ్ బృందాన్ని ఏర్పాటు చేశారు. ఎన్నికల సంఘం నిబంధనలకు విరుద్ధంగా సోషల్ మీడియాలో ప్రచారం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు.

మీడియా మానిటరింగ్ కమిటీ ఏర్పాటు

◆ పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావడంతో జిల్లాలో రాజకీయ పార్టీల నాయకులు సోషల్ మీడియాలో నమోదు చేస్తున్న ప్రచార కార్యక్రమాలను పరిశీలించేందుకు మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ(ఎంసీఎంసీ)ని నియమించారు. ఇందులో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అధ్వర్యంలో జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(యూఎల్‌సీ) వంశీమోహన్, ఈ–జిల్లా మేనేజర్ భానుప్రకాష్‌రెడ్డి(సోషల్ మీడియా నిపుణుడు), జిల్లా పౌరసంబంధాల శాఖ అధికారి యూ.అరుంధతి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నుంచి ఎం.వెంకటరమణ, కె.వెంకటేశ్వర్లును సభ్యులుగా నియమించారు. వీరు ప్రతిరోజూ వివిధ దినపత్రికల్లో వచ్చే రాజకీయ అంశాలు, వార్తలు పరిశీలించడంతో పాటు స్థానిక సోషల్ మీడియాలో నమోదవుతున్న రాజకీయ అంశాలను క్షుణంగా పరిశీలిస్తారు. ఎన్నికల సంఘం నిబంధనలకు విరుద్ధంగా రెచ్చగొట్టేలా ప్రసంగాలు, విమర్శలు నమోదు చేసిన సంబంధిత వాట్సాప్ గ్రూప్ అడ్మిన్, పోస్టులు నమోదు చేసిన వ్యక్తికి నోటీసులు జారీ చేయడంతో పాటు విచారణ నిర్వహించి చర్యలు తీసుకుంటామని సంబంధిత శాఖ అధికారులు చెబుతున్నారు.

క్రిమినల్ కేసులు నమోదు..

సోషల్ మీడియాల్లో రాజకీయ పార్టీల నాయకులను కించపర్చేలా, ప్రజలను రెచ్చగొట్టే విధంగా వివాదాస్పద అంశాలను నమోదు చేస్తే క్రిమినల్ కేసులు నమోదయ్యే అవకాశం ఉంటుందని పోలీసు వర్గాలు హెచ్చరిస్తున్నాయి. సోషల్ మీడియాలో నమోదవుతున్న రాజకీయ అంశాలకు సంబంధించి ఎవరైనా ఫిర్యాదు చేసినా, లేక ఎన్నికల అధికారులు పరిశీలించిన సంబంధిత గ్రూప్ అడ్మిన్లపై, పోస్టులు నమోదు చేసిన వ్యక్తిపై ఎన్నికల సంఘం రూపొందించిన చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరుపరుస్తారు. న్యాయమూర్తి పూర్తిస్థాయిలో పరిశీలించి, సంబంధిత వ్యక్తులకు చట్టపరంగా శిక్ష విధిస్తారు. సాధారణ సమయంలో సోషల్ మీడియాలో అసభ్యకరంగా పోస్టులు చేస్తే నమోదు చేసే కేసులకు.. ఎన్నికల సమయంలో నమోదు చేసే కేసులకు తేడా ఉంటుందని పోలీసులు చెబుతున్నారు. ఎన్నికల సమయంలో కఠినమైన సెక్షన్లు నమోదు చేసి కేసులు పెడతారని పేర్కొంటున్నారు.

నీటి సంరక్షణ అందరి బాధ్యత



సైకిల్‌యాత్ర చేస్తున్న బోగి కృష్ణమూర్తి

అల్వాల్: నీటి సంరక్షణలో అందరూ బాధ్యతగా ప్రవర్తించాలని సైక్లిన్ క్లబ్ నిర్వాహకులు బోగ కృష్ణమూర్తి అన్నారు. ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 22న అల్వాల్‌లోని వీబీఆర్ గార్డెన్స్‌లో సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఒకప్పుడు చెరువులు, కుంటల్లో నుంచి నీరు తాగేవారిమని నేడు బాటిళ్లలో కొనుగోలు చేసి తాగాల్సి వస్తుందన్నారు. భవిష్యత్తులో నీటి సమస్య మరింత తీవ్రతరం కానుందని హెచ్చరించారు. నీటి వృథాను అరికట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడంలో ప్రజలను అప్రమత్తం చేసేందుకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. స్వచ్ఛందంగా యువతీయువకులు శుక్రవారం అల్వాల్ వీబీఆర్ గార్డెన్‌లో జరిగే సైకిల్‌ర్యాలీ, పాదయాత్రలో పాల్గొనాలని కోరారు.

తాగునీటి వృథా

పైపులైన్ లీకేజీపై పట్టించుకోని అధికారులు



రామంతాపూర్ : ఉప్పల్ మెట్రో కార్యాలయం నుంచి పారిశ్రామికవాడకు వచ్చే ప్రధాన రహదారిలో ఉన్న కులీకుతుబ్‌షాహీ మజీద్ సమీపంలో గత 6 నెలలుగా పైపులైన్ లీకేజీతో తాగునీరు వృథాగా పోతోంది. దీంతో ఈ దారి గుండా వెళ్లే ద్విచక్ర వాహనదారులు పాదచారులు, మజీద్‌కు ప్రార్థనల కోసం వచ్చేవారు నీళ్లలో జారిపడి గాయాలపాలైన ఘటనలు అనేకం ఉన్నాయి. సంబంధిత అధికారులు స్పందించి లీకేజీని అరికట్టి నీటి వృథాపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రైవేట్ గోల్డ్‌లోన్ కంపెనీకి టోకరా

- పోలీసుల అదుపులో నిందితులు
- సిబ్బంది తీరుపై అనుమానాలు

మల్కాజిగిరి: ఓ ప్రైవేట్ గోల్డ్‌లోన్ కంపెనీకి పాత రశీదు చూపించి దంపతులు టోకరా వేశారు. ఈ ఘటన మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్‌ఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం..మల్కాజిగిరి ఈస్ట్ ఆనంద్‌బాగ్‌లో కేఎల్ఎం యాక్సివా గోల్డ్‌లోన్ బ్రాంచ్ ఉంది. ఈనెల 16న బ్రాంచ్‌కు వచ్చిన దంపతులు ఓరో ఫైనాన్స్ కంపెనీలో గతంలో బంగారు డిపాజిట్ చేసిన రశీదు చూపించి మరి కొంత నగదు కావాలని మేనేజర్ లావణ్యను కోరగా.. ఆమె రూ.4,85,551 నగదును వారికి అందజేసింది. నగదుతో వెళ్లిన వారు తిరిగి రాకపోవడంతో అనుమానం వచ్చి రీజినల్ మేనేజర్ సమాచారం ఇచ్చింది. దీంతో వారు 19న రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నట్టు సమచారం. నాలుగు రోజుల తర్వాత ఫిర్యాదుతో సిబ్బందిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

మెడికల్ కాలేజ్ ఏర్పాటుపై ప్రతిపాదనలు పంపండి

వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సెక్రెటరీ క్రిస్టినా చోంగ్తు

సాక్షి, మేడ్చల్ జిల్లా: మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్‌లో మెడికల్ కాలేజీ ఏర్పాటుకు సంబంధించి అవసరమైన మౌలిక సదుపాయాలపై సంబంధిత శాఖ అధికారులను రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సెక్రెటరీ క్రిస్టినా చోంగ్తు ఆరా తీశారు. కలెక్టరేట్ వీసీ మీటింగ్ హాల్లో కుత్బుల్లాపూర్‌లో మెడికల్ కాలేజీ నిర్మాణానికి సంబంధించిన అంశాలపై బుధవారం మేడ్చల్– మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్‌తో కలిసి ఆమె సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. మెడికల్ కాలేజీకి సంబంధించిన ప్రతిపాదనలు, అవసరమైన మౌలిక సదుపాయాలపై సమర్పించిన నివేదికపై అధికారులతో మాట్లాడారు. వైద్య కళాశాల, ఆరోగ్య సంరక్షణపై ఖచ్చితమైన ప్రణాళికలు రూపొందించి సత్వరమే సమగ్ర ప్రతిపాదనలు పంపాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను క్రిస్టినా చోంగ్తు ఆదేశించారు.

అల్వాల్ టిమ్స్ నిర్మాణ పనుల పర్యవేక్షణ

కలెక్టరేట్‌లో సమావేశం ముగిసిన తర్వాత మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని అల్వాల్‌లో నిర్మిస్తున్న టిమ్స్ ఆస్పత్రిని రాష్ట్ర ఆరోగ్య శాఖ సెక్రెటరీ క్రిస్టినా చోంగ్తు పరిశీలించారు.



నిర్మాణంలో ఉన్న ఆస్పత్రి భవనాన్ని పరిశీలించిన ఆమె పనులను పరిశీలించారు. ఆస్పత్రి పనుల పురోగతిపై ఆరా తీయడంతో పాటు పనులు ఎంతవరకు పూర్తయ్యాయని, పెండింగ్ పనుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఈ సందర్భంగా సంబంధిత ఇంజినీరింగ్ విభాగం అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆస్పత్రి నిర్మాణ విషయాలు, పనుల పురోగతిని వివరించారు. పెండింగ్‌లో ఉన్న ఆస్పత్రి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను సెక్రటరీ ఆదేశించారు. కార్యక్రమంలో మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అధికారి డాక్టర్ వాణి, జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

అల్వాల్: గుట్టుచప్పుడు కాకుండా పేకాడుతున్న స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించి ఏడుగురిని అరెస్ట్ చేశారు. అల్వాల్ సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. మచ్చబొల్లారంలోని లక్ష్మీ ఎన్‌క్లేవ్‌లో పేకాడుతున్నారని పక్కా సమాచారంతో పోలీసులు దాడులు చేసి 7 మందిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి రూ.18 వేలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

'భారతి అల్ట్రాఫాస్ట్'తో నిర్మాణం వేగవంతం



తాపీ మేస్త్రీలకు బహుమతులను అందిస్తున్న టెక్నికల్ ఇంజనీర్ సాత్విక్ రెడ్డి

మేడిపల్లి: సిమెంట్ వ్యాపారంలో తిరుగులేని సంస్థగా ఎదుగుతున్న భారతి సిమెంట్ అల్ట్రాఫాస్ట్ 5 స్టార్ ఫాస్ట్ సెట్టింగ్ సిమెంట్ తెలంగాణలో విడుదల చేసినట్లు సంస్థ టెక్నికల్ ఇంజనీర్ సాత్విక్ రెడ్డి తెలిపారు. మేడిపల్లి ఎస్ఆర్ ట్రేడర్స్ డీలర్ షాపులో 40 మంది తాపీ మేస్త్రీల సమావేశం బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మార్కెట్‌లో లభించే ఇతర సిమెంట్‌లతో పోలిస్తే భారతి అల్ట్రాఫాస్ట్ సిమెంట్‌తో నిర్మాణ ప్రక్రియ చాలా వేగవంతమవుతుందన్నారు. వినియోగదారులకు ఉచిత సాంకేతిక సాయం అందజేస్తామని స్లాబ్ కాంక్రీట్ సమయంలో నిపుణులైన ఇంజనీర్లు సైట్ వద్దకే వచ్చి సహాయపడతారని పేర్కొన్నారు. మేస్త్రీలకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున ప్రమాద బీమా బాండ్లను అందజేశారు.

ఆస్తిపన్ను వడ్డీ రాయితీని సద్వినియోగం చేసుకోండి



అల్వాల్: ఆస్తిపన్ను బకాయిలపై వడ్డీ రాయితీని సద్వినియోగం చేసుకోవాలని అల్వాల్ సర్కిల్ ఉపకమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం సర్కిల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల చివరి వరకు జీహెచ్ఎంసీ 90 శాతం వడ్డీ రాయితీ కల్పించిందని ఆస్తిపన్ను బకాయిదారులందరూ సద్వినియోగం చేసుకుని సత్వరమే పన్నులు చెల్లించాలని కోరారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ సిబ్బంది నిరంతరం ఆస్తిపన్నులపై ప్రత్యేక చొరవ చూపాలన్నారు.

రూ.కోటి 17 లక్షల చెక్కు అందజేత

వెంకటాపురం డివిజన్‌లోని అంజుమన్ స్కూల్ ఆస్తిపన్ను బకాయి రూ.కోటి 17 లక్షల చెక్కును బుధవారం సర్కిల్ ఉపకమిషనర్ శ్రీనివాస్‌రెడ్డికి పాఠశాల నిర్వాహకులు అందజేశారు. గత కొంతకాలంగా కోర్టు వివాదంలో ఉండటంతో ఆస్తిపన్ను చెల్లింపులో ఆలస్యమైందని వడ్డీ రాయితీ పథకం వర్తించడంతో బకాయిల చెల్లింపులు త్వరగా జరుగుతున్నాయని ఉపకమిషనర్ తెలిపారు. ఏఎంసీ నర్సింహ్మారెడ్డి, స్వామి, నారాయణరావు, రాజారామ్, సాయికుమార్ తదితరులున్నారు.

వినతిపత్రం అందజేత

రామంతాపూర్ : రామంతాపూర్‌లోని భగాయత్ బఫర్‌జోన్, చిన్న చెరువు ప్రాంతంలో రాత్రి కాగానే అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని, ఈ దారి మీదుగా వెళ్లే వారిని బెదిరిస్తూ దాడులు చేస్తున్నారని బుధవారం రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణికి వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఏసీపీ పోకిరీల ఆగడాలకు అడ్డుకట్ట వేయడానికి పెట్రోలింగ్ పెంచుతామని వారినందరినీ ఒకేచోట చేర్చి సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. మత్తు పదార్థాల సేవనం వల్ల జరిగే నష్టాలను వివరించే అవగాహన కల్పిస్తామన్నారు. బీజేపీ కన్వీనర్ బాలచందర్, డివిజన్ అధ్యక్షుడు బండారు వెంకట్‌రావు తదితరులు పాల్గొన్నారు.



ఏసీపీకి వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ తదితరులు

పోషకాహార లోపం లేకుండా చర్యలు

అల్వాల్: గర్భిణీలు, బాలింతలు పోషకాహారం లోపం లేకుండా ఉండటం కోసం చిరుధాన్యాలు, ఆకు కూరలు, కోడిగుడ్లు, పాలు వంటి ఆహార పదార్థాలను తీసుకోవాలని అల్వాల్ ప్రాజెక్టు సీడీపీఓ స్వాతి అన్నారు. బుధవారం సెక్టార్ పరిధిలోని రేణుకానగర్‌లో కమ్యూనిటీహాల్‌లో బుధవారం పోషణపక్షం జరిపారు. ముఖ్య అతిథిగా హాజరైన సీడీపీఓ మాట్లాడుతూ.. పోషకాహారం తీసుకుంటేనే తల్లులు, పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న పోషకాహారం గురించి అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ జయశీల, బస్తీ దవాఖాన డాక్టర్ వెంకటేష్, అంగన్‌వాడీ టీచర్లు తదితరులున్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నేతలు



సీఎంతో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి, పట్నం మహేందర్‌రెడ్డి తదితరులు

గౌతంనగర్: సీఎం రేవంత్‌రెడ్డిని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు, మల్కాజిగిరి సర్కిల్ బీ–బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్‌యాదవ్, మాజీ మంత్రి మహేందర్‌రెడ్డి, కంటోన్మెంట్ నేత శ్రీగణేష్‌లు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల స్థితిగతులను సీఎం రేవంత్‌రెడ్డి అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు. మల్కాజిగిరిలో కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలని ఆదేశించినట్లు వెంకటేష్‌యాదవ్ తెలిపారు. నాయకులు బీకే శ్రీనివాస్ తదితరులున్నారు.

ఘనంగా ఈటల జన్మదిన వేడుకలు



ఈటల రాజేందర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న బీజేపీ నేతలు



బాలచందర్‌గౌడ్ ఆధ్వర్యంలో అన్నదానం

అల్వాల్: మాజీ మంత్రి మల్కాజిగిరి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు బుధవారం ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్వాల్, మల్కాజిగిరి, గౌతంనగర్ తదితర ప్రాంతాల్లో పార్టీ శ్రేణులు సేవా కార్యక్రమాలతో పాటు అన్నదానం నిర్వహించారు. అల్వాల్ డివిజన్‌లోని లేబర్‌అడ్డ, మచ్చబొల్లారంలో గోపాల్‌నగర్, కౌకూర్ భూదేవినగర్ ప్రాంతాల్లో అన్నదానం చేశారు. బీజేపీ నేతలు వెంకటేష్, డివిజన్ అధ్యక్షుడు అజయ్‌రెడ్డి, మాచర్ల శ్రీనివాస్, మల్లికార్జున్‌యాదవ్, హరినాథ్‌రావు, గణేష్, అనిల్, రాజు, కరుణశ్రీ, సుజాత, అనురాధన, గౌతంనగర్ డివిజన్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వాసంశెట్టి శ్రీనివాస్‌లు ఈటలకు శుభాకాంక్షలు తెలిపారు.

అన్నదానం..

మౌలాలి: మౌలాలి డివిజన్ పరిధిలోని ఓల్డ్ సఫిల్‌గుడా భజన మండలి, షఫీనగర్, గాంధీనగర్‌లో అన్నదానం చేశారు. ముఖ్య అతిథిగా మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీతాశేఖర్‌యాదవ్ హాజరై ప్రారంభించారు. బీజేపీ నేతలు మోహన్‌యాదవ్, శ్రీను, జహంగీర్ నటరాజ్ పాల్గొన్నారు.

మల్కాజిగిరి: జిల్లా నాయకుడు సునీల్‌యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. వినోద్‌యాదవ్, వేణు, అభిషేక్, శ్రీరామ్, భరత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రామంతాపూర్: వెంకట్‌రెడ్డినగర్ బస్టాండ్‌లో బీజేపీ సీనియర్ నేత గడ్డం సాయికిరణ్ ఆధ్వర్యంలో ఈటల జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావుతో పాటు పలువురు బీజేపీ నేతలు, అభిమానులు పాల్గొన్నారు.